# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

శుక్రవారం | 08 డిసెంబర్ 2023 | పేజీలు 8


## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు జగనన్న ప్రభుత్వం ఉచితంగా నిత్యావసర సరుకులు అందించాలని ఆదేశించడంతో ప్రత్యేకాధికారులు దగ్గరుండి పంపిణీ చేపట్టారు. ఇందులో భాగంగానే రామచంద్రాపురం మండలం కమ్మపల్లి పంచాయతీ సిద్దేశ్వర ఎస్టీ కాలనీ, నెన్నూరు, రామాపురం పంచాయతీల్లోని వరద బాధితులకు గురువారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేతులు మీదుగా నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కందిపప్పు, వంట నూనె, ఉల్లగడ్డలు, ఎర్రగడ్డలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రవీణ్ కుమార్, తహశీల్దారు జీసీ వెంకటేశ్వర్లు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### యువత సైన్యం లో చేరి

## దేశ సేవ చేయాలి

### జిల్లా కలెక్టర్ షన్మోహన్



త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా విరాళం అందజేస్తున్న కలెక్టర్ షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** యవత సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా సచివాలయంలో త్రిసాయుధ దళాల పతాకదినోత్సవము సందర్భంగా సాయుధ దళాల అధికారుల నుండి గౌరవ వందనం స్వీకరించి విరాళం అందజేశారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ దేశ సేవలో విశిష్ట సేవలందించి వారి ప్రాణాలను సైతం లెక్క చేయక ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత సైన్యములో మాతృభూమి కై విశిష్టసేవలను అందిస్తూ తమ జీవితాలను త్యాగము చేసిన వీరజవానులను, త్రిసాయుదదళాలలో ప్రస్తుతము విశేష సేవలతో దేశ సౌభ్రాతృత్వమును స్వేచ్ఛాస్వాతంత్రములను, దేశసరిహద్దులను కాపాడుటలో నిరంతరము సేవలను అందిస్తున్న సైనికుల, వారి కుటుంబసభ్యుల, మాజీ సైనికుల త్యాగనిరతిని స్మరించుకుందామన్నారు. ఈ పవిత్ర దినమును ఘనముగా జరుపుకొనటలో ప్రతిపౌరుడు సంఘిభావము తెలుపుతూ తమవంతుగా త్రిసాయుధ దళాల పతాక దినోత్సవనిధికి విరివిరిగా విరాళాలు ఇచ్చి భారత సైన్యములో మాతృభూమికై విశిష్టసేవలను అందిస్తున్న వీరజవానుల త్యాగనిరతిని స్మరించుకొవాలని

మిగతా 2 లో

సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్య ధ్యేయం

ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ జగనే ఎందుకు కావాలి



### ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలయే

## జగన్ ముఖ్య ధ్యేయం

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో బసవ పల్లి గ్రామపంచాయతీ బసవ పల్లి గ్రామంలో ప్రతి గడపగడపకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ మళ్లీ జగన్ రావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మళ్లీ జగన్ సీఎం ఎందుకు కావాలి అంటే ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలకే కృషి చేస్తున్న ముఖ్య నాయకుడు అందుకే మళ్ళీ జగన్ సీఎం కావాలన్నదే ప్రజల ఆకాంక్ష తెలిపారు. ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి పొందిన లబ్ధిదారులకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది .ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని లబ్ధి పొందిన ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలకు కారణం అందుకే ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ జగనే సీఎం కావాలని ప్రజల కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ పథకాల అజెండా ద్వారా ప్రజల్లోకి వెళ్లి తమ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులను గుర్తు చేయాలన్నారు. పాదయాత్రలో చెప్పిన ఎన్నికల మేనిఫెస్టో తూచా తప్పకుండా అమలు చేశారు. అందువల్లే ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ జగనే సీఎం కావాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలియే జగన్మోహన్ రెడ్డి ఆశయమని

మిగతా 2 లో

## సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి మంత్రి ఆర్.కె.రోజా భూమి పూజ



సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలకు భూమి పూజ చేస్తున్న మంత్రి రోజా

**పుత్తూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె. రోజా నగరి మున్సిపాలిటీ పరిధి కరకంతాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన రూ. 20 .00 లక్షల రూపాయల నిధులతో ప్రజల కోరిక మేరకు కరగంటపురం బీసీ కాలనీలో చెల్లెమ్మ గుడి సీసీ రోడ్డు మరియు కరగంటపురం హరిజనవాడలో సిసి డ్రైనేజీ మరియు వారియర్ స్ట్రీట్ నందు సిమెంట్ రోడ్డులను నిర్మించనున్న పనులకు గురువారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నగరి మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కన్వీనర్లు, రాష్ట్ర డైరెక్టర్లు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





### తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోయిన

## దళిత రైతులు

**ఒక్క పల్లమాల పంచాయతీలోని 40ఎకరాలు నష్టం**

**బుచ్చి నాయుడు కండ్రిగ మేజర్ న్యూస్ :** మండలంలోని పల్లమాల పంచాయతీలో తుఫాను ప్రభావం వల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవడంతో కాలంగి నది పొంగి పొర్లి చుట్టుపక్కల ఉన్నటువంటి సుమారు 40 ఎకరాల వరి నాట్లు వేసినటువంటి దళితుల భూములు కోతకు గురై వారికి గుండె కోతను మిగిల్చింది. కనీసం తిరిగి సాగు చేసుకోవడానికి వీలుగా లేకుండా భారీగా ఇసుక మేటలు ఏర్పడి భూములు సాగుకు పనికి రాకుండా పోవడం వలన ప్రభుత్వం వారు స్పందించి తగు సహాయం చేయాలని రైతులు విన్నవించుకుంటున్నారు. అలాగే నదీ పరివాహక ప్రాంతమైన ఇక్కడ కాకుండా ఇతర ప్రదేశాల్లో ఎక్కడైనా ప్రభుత్వం చొరవ చూపి భూములు ఇప్పించవలసినదిగా నష్టపోయినటువంటి దళిత రైతులు సర్పంచ్ రమణమ్మ,వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి లను కోరగా వారు స్పందించి ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తామని వారు తెలియజేశారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి

## చెక్కులు పంపిణీ

- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజక వర్గంలో పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అందజేశారు. శ్రీకాళహస్తి మండలం ఏంపేడు గ్రామానికి చెందిన ఎన్ ఉషకు 30,000 వేల రూపాయలు చెక్కును అలాగే రేణిగుంట మండలం దొడ్లమిట్టుకు చెందిన మునిరెడ్డికి 300000 లక్షలు రూపాయల చెక్కును పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒకవైపు ఆరోగ్య శ్రీ పథకంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు పొందుతుంటే, సీఎంఆర్ఎఫ్ కింద జగనన్న మరి ఎంతోమందికి సహాయం చేస్తూ బాసటగా నిలవడం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్ భాస్కర్, తిరుకాల మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలయే

# జగన్ ముఖ్య ద్యేయం

ఆశయం ద్వారా ప్రతి పేదవాడు ముఖంలో చిరునవ్వుతో మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని ప్రజలు కోరిక అని ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి తెలిపారు . ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాల వ్యవస్థను ప్రారంభించి ,ప్రజల సమస్యలను అడిగి అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ

## మొదటి పేజీ తరువాయి

పథకాలు అందించడంలో కుల,మత ,పార్టీలను లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగ రాష్ట్ర అభివృద్ధికి దిశా, నిర్దేశాలు కలిగిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అందుకే ప్రజలు ,మన ఆంధ్రప్రదేశ్కు మళ్ళీ జగన్ నాయకత్వం కావాలని తెలిపారు. ప్రతి పేదవాడు ముఖంలో చిరునవ్వు చూడడమే సీఎం ముఖ్య ఆశయమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి ,సర్పంచ్ సుధాకర్ నాయుడు రజనీకాంత్ మండల కన్వీనర్ సాయి ,గృహ సారధులు, సచివాలయాల సిబ్బంది, వాలంటరీలు, వైసిపి నాయకుల,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

### యువత సైన్యం లో చేరి

# దేశ సేవ చేయాలి

జిల్లా కలెక్టర్ మొదటి విరాళమును అందజేశారు. ఈ కార్యక్రమము నందు సైనిక సక్షేమ పర్యావేక్షకులు రజాక్ ఖాన్,వెంకట ప్రమోద్ కన్నా, యన్.సి.సి కెడేట్స్, మాజీ సైనికుల సంఘము, చిత్తూరు జిల్లా అధ్యక్షులు యం. మచంద్ర, సురేంద్ర బాబు, కార్యదర్శి మాజీ సైనికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్యం సాధనకు కృషి పట్టుదల ఉండాలి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** విద్యార్థి తాను భవిష్యత్తులో ఏది ఆవ్వలని అనుకుంటున్నాధో ఆ లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలని తిరుపతి రామకృష్ణ మిషన్ ఆశ్రమ సెక్రెటరీ స్వామి సుక్రితానందాజీ మహారాజ్ తెలిపారు. రామచంద్రపురం మండలంలోని వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో గురువారం నాడు మొదటి సంవత్సరం బి ఫార్మసీ, ఫార్మసీ, డి, కోర్సులలో చేరిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు ఆధ్వర్యంలో ఓరియంటేషన్ డే, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి సుకృతి నందాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి కళాశాలను ఎంపిక చేసుకోవడంతోనే వారి విజయం దాగి ఉందని, వారి కృషికి కళాశాల కల్పిస్తున్న అవకాశాలు, అందిస్తున్న ఉత్తమ జోధన తోడైతే ఉన్నత శిఖరాలు చారవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆదపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10న తిరువడి సన్నిధి ఉత్సవం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో కార్తీక మాసంలో చివరి ఆదివారమైన డిసెంబరు 10న తిరువడి సన్నిధి ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఎదురు ఆంజనేయస్వామివారి మూలవర్లకు తిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు ఉభయనాంచారులతో కలిసి శ్రీగోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులను ఆంజనేయస్వామివారి సన్నిధికి వేంచేపు చేసి ఏకాంతంగా తిరుమంజనం చేపడతారు. అక్కడ ఆస్థానం అనంతరం ఉభయనాంచారులతో కూడిన శ్రీగోవిందరాజస్వామివారు, శ్రీఆంజనేయస్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపుగా శ్రీగోవిందరాజస్వామివారి ఆలయానికి తీసుకెళతారు. దీంతో తిరువడి సన్నిధి ఉత్సవం ముగుస్తుంది.

## నేడు ఓటు నమోదు, తప్పులు సవరణ క్యాంపు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్:** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల సౌకర్యార్థం కొత్తవీధిలోని ఆర్యవైశ్య సంఘ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓటు నమోదు. తప్పుల సవరణల క్యాంపు కార్యక్రమం చేపడుతున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. ఓట్లకు రారు, పాల్గొనరు అనే ఒక మాట మన మీద పడకుండా ఉండడానికి అధికారులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఓటు హక్కు వినియోగం చాలా విలువైందని ఓటు వేయడం ద్వారా ప్రాథమిక హక్కుని మనం కాపాడుకున్న వారమవుతామనే ఆలోచనతో మంచి నాయకున్ని ఎన్నుకోవడానికి ఓటు ఒకటే సరైన ఆయుధమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు అని, 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓటు నమోదుతో పాటు అచ్చుతప్పులు, వారిన చిరునామా వంటి వాటిని సరిచేసుకోవాలని కోరారు. తిరుపతితో పాటు చుట్టుప్రక్కల ఉన్న ఆర్యవైశ్యులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

# తుపాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### : తెలుగుదేశం మహిళ నేత బొజ్జల రిషితా రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 35 వవార్డు ఏమం పుత్తూరు పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్,క్లస్టర్ ఇంచార్జి కంటా రమేష్,యూనిట్ ఇంచార్జి అర్మొగం, వార్డు ఇంచార్జి దొరబాబు, ఈశ్వర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, రాంబాబు, మల్లి ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వచ్చే 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించలని తెలిపారు. శ్రీకాళహస్తిలో అభివృద్ధి జరగాలంటే గోపాలన్న పాలన రావాలని తెలిపారు, ప్రజలకు స్వేచ్ఛగా బ్రతకాలంటే తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని తెలిపారు , శ్రీకాళహస్తిలో అరాచకాలు తగ్గాలంటే సుధీర్ అన్న రావాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సత్రవాడ ప్రవీణ్, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కాసారం రమేష్, వజ్రం కిషోర్, డివి నారాయణ, మునిరజా నాయుడు, చెంచయ్య నాయుడు,ఖాదర్ బాషా, భాస్కర్ గౌడ్,యం యస్ రెడ్డి,దేవి మోహన్,వినయ్, సాయి నాయుడు, మీర్జ,మురళి, దిలీప్, ముని సుబ్బా రెడ్డి, తిరుపాల్, కృష్ణమ నాయుడు, సురేష్, చుక్కల రమేష్, రామకృష్ణ, రామచంద్రయ్య, పూరీషోత్తం నాయుడు,కరీం,, పవన్ నాయుడు,రవి, సురేష్ నాయుడు, రవీంద్ర నాయుడు,కిట్టు, దయాకర్, యశ్వంత్, హేమంత్, వికీ,ఖాదర్, ప్రవీణ్ చౌదరి,బాలాజీ రెడ్డి,మహిళలు కృష్ణ వేణి, మల్లీశ్వరి, చంద్రమ్మ, సుమతి, కుమారి, సుజాత, పద్మ, అమరావతి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వీఆర్ఏ బొంతమ్మ మృతి

### కుటుంబ సభ్యులను ఓదార్చిన తాసిల్దార్ బెన్ను రాజు

**ఎస్ ఆర్ పురం మేజర్ న్యూస్ :**

ఎస్ఆర్ పురం మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం తాసిల్దార్ కార్యాలయంలో చిలమాకులపల్లి గ్రామ రెవెన్యూ సహాయకులుగా పనిచేస్తున్న బొంతమ్మ 55 అనారోగ్యంతో గురువారం మృతి చెందారు .విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారి బెన్ను రాజు డిప్యూటీ తాసిల్దార్ లోకనాథ పిళ్లై రెవిన్యూ సిబ్బంది బొంతమ్మ స్వగ్రామం మైనా చిలమాకులపల్లి గ్రామపంచాయతీ చిలమాకులపల్లి గ్రామానికి వెళ్లి ఆమె మృతదేహానికి నివాళు లర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి దహన క్రియలు గాను రెవెన్యూ కార్యాలయం సంబంధించి 15 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు. వీరి వెంట ఆర్ఐ ప్రభాకర్ వీఆర్ఏలు కనకరాజు శేఖర్ విఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

### - డాక్టర్ పోతు గుంట రాజేష్ నాయుడు. గాలి మురళి నాయుడు

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, ఇలగనూరు గ్రామపంచాయతీ గురవయ్య నాయుడు ఎస్టీ కాలనీ నందు ఇటీవల గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఇంటి నుంచి బయటకు రాని పరిస్థితుల్లో ఉన్న దాదాపు 50 కుటుంబాలకు దివంగత నేత పోతు గుంట గురవయ్య నాయుడు కుమారుడు డాక్టర్ రాజేష్ నాయుడు ప్రతి ఇంటికి నెల రోజులకు సరిపడా బియ్యం, పప్పు దినుసులను అందజేసి, మీకు ఏ సమస్య వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు ఇదూరు బాలసుబ్రహ్మణ్యం, బూత్ కన్వీనర్ సుశేఖర్ నాయుడు, మాజీ సర్పంచ్ మధు నాయుడు, మాజీ జెడ్పిటిసి సుబ్బరామయ్య, శివ తదితరులు ఉన్నారు. ఇలగనూరు ఎస్టీ కాలనీ హరిజనవాడకు చెందిన నాగరాజు భార్య నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు,



## గుడిపాల నూతన ఎస్సైగా రామ్మోహన్



**గుడిపాల మేజర్ న్యూస్ :** గుడిపాల మండల కేంద్రంలో గుడిపాల పోలీస్ స్టేషన్ నందు నూతన ఎస్సైగా రామ్మోహన్ గురువారం బాధ్యత స్వీకరించారు. ఈయన గతంలో బి కొత్తకోట ఎస్ఐ గా పనిచేసి ఖాళీగా ఉన్న గుడిపాల పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా రావడం జరిగింది .ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఎవరైనా భంగం కలిగిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

## సంక్షేమ పథకాలు కావాలంటే జగన్ సీఎం కావాలి -దుర్గమ్మ



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ప్రజలకు రాజకీయాలక తీతంగా సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ పేర్కొన్నారు. జగనన్నతో జనం భరత్ అన్న తో మనం కార్యక్రమంలో భాగంగా గురువారం కుప్పం మండలం చెక్కునత్తం గ్రామంలో దుర్గమ్మ పర్యటించారు. ఇంటింటికి వెళ్లి మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి పసుపు కుంకుమ తో సారె అందజేశారు. రానున్న ఎన్నికల్లో కుప్పం వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## రైల్వే డీజీఎం ను కలిసిన టిడిపి నేతలు



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం రైల్వే స్టేషన్ తనిఖీ నిమిత్తం వచ్చిన బెంగళూరు డివిజన్ రైల్వే మేనేజర్ యోగేష్ మోహన్ ను టిడిపి నేతలు కలిశారు. కుప్పం, మల్లానూరు, గుడిపల్లి రైల్వే స్టేషన్లలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో పాటు బెంగళూరు - నరసాపురం మధ్య రాకపోకలు సాగిస్తున్న రైలును కుప్పంలో ఆపాలంటూ ఇటీవల చంద్రబాబు రాసిన లేఖను టిడిపి కుప్పం ఇంచార్జ్ మునిరత్నం, సురేష్ బాబు , రాజ్ కుమార్, సత్యేంద్ర శేఖర్ తదితరులు అందజేశారు. రైలు నిలుపుదల గురించి ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని రైల్వే డిజిఎం పేర్కొన్నారు.

### ఐ.ఆర్ పి.ఆర్.సి మరియు డి.ఎ.

# బకాయిలు చెల్లించండి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల పలమనేరు శాఖ సమావేశము సంఘ భవనం లో జిల్లా ఉపాధ్యర్థులు రత్నారెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు 12వ పిఆర్సి సంబంధించి ఐఆర్. ప్రకటించి పాత పి. ఆర్.సి మరియు డి.ఎ. బకాయిలు వెంట నే చెల్లించాలని సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భుత్వాన్ని రిమాండుచేపారు. ఈ నెలలో పెరిగిన డి.ఎ. ను సరి చూసుకోవాలని సూచించారు. సంఘ భవనం విస్తరణరు సంబందించి సహకారం సభ్యులు అందించాలని కోరారు. సబ్ ట్రెజరీ కార్యాలయం ప్రైవేటు భవనంలోకి మార్చి పై అంతస్తులో ఉన్నందున పెన్షనర్లు వయోభారంతో పైకి వెళ్ళ లేక చానా ఇబ్బందులు పడుతున్నారని లైఫ్ సర్టిఫికెట్ కోసం సహాయ సహకారాలు అందించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు. ఈనెల 17 న జరు గబోవు "ప్రపంచ పెన్షనర్ల దినోత్సవంలో 80 సంవత్సరములు దాటిన నలుగురు సభ్యులన సన్మానించుటకు. జనవరి 2024 లో "ఉచిత నేత్రచికిత్స" క్యాంపై నిర్వహించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు సంఘం ఉపాధ్యక్షులు గురుమూర్తి, విజయకుమార్ రెడ్డి, జైపాల్, పొన్నుమ్మడి, ట్రెజరర్ దవనముని, రాజన్న, నాగభూష ణం, కన్నయ్య. కస్తురి గోవింద రాజు, రవి బాబు, శ్యామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం




బంగారుపాలెం, మేజర్‌న్యూస్: బంగారుపాళ్యం మండల కేంద్రంలోని నలగాంపల్లె సచివాలయ పరిధిలో ఎపికి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు డా.ఎం.ఎస్.బాబు, మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టాలని అందుకే మనం మళ్లీ ఒకసారి జగన్ మోహన్ రెడ్డిని సీఎం చేద్దామని ఉన్నారు. నలగంపల్లి పంచాయతీకి సుమారు 24 కోట్లు పంచాయతీకి నిధులు ఇచ్చారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ పాలేరు రామచంద్రా రెడ్డి, ఎంపీపీ అమరావతి జడ్పిటిసి సోమశేఖర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్, ప్రభునాయుడు,విజయ్, మోగిలయ్య, రమణ, నతే ల్వెల్ సుందర్ రాజ్, ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా యువత ఉపాధ్యక్షుడు మహేంద్ర,హేమచంద్రా,అరుణామల్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల యువత అధ్యక్షుడు జగదీష్, మంజునాథ్, లోకేష్ నాయుడు, చందు రాయల్ .రఘు శేఖర్, చంద్రారెడ్డి,శేఖర్, గృహ సారథులు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ గ్రామస్తులు మండల వైఎస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

## టేక్వండో పోటీలలో మహిళా వర్సిటీ విద్యార్థులు ప్రతిభ




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** టేక్వండో ఛాంపియన్షిప్ 2023 ఓపెన్ నేషనల్ పోటీలలో శ్రీపద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థునులు తమ ప్రతిభ చాటారు. కర్ణాటక గ్రాండ్ బ్రిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీ నుంచి రెండు రోజులు పాటు కర్ణాటక గ్రాండ్ బ్రిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన టేక్వండో ఛాంపియన్షిప్ 2023 ఓపెన్ నేషనల్ పోటీలలో అండర్ 45 వెయిట్ కేటగిరిలో న్యాయవిభాగం విద్యార్థి ఎన్ దివ్య పూజ బ్రాంజ్ మెడల్, అండర్ 57 వెయిట్ కేటగిరిలో వి పూజ బ్రాంజ్ మెడల్, అండర్ 62 వెయిట్ కేటగిరిలో టి లావణ్య కుమారి బ్రాంజ్ మెడల్ సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా గురువారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విసి ఆచార్య డి భారతి, రిజిస్టర్ ఆచార్య ఎన్ రజిని, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ జి సారా సరోజినీ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు అండగా నిలిచిన కోచ్ సి రమణన్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## పెద్దిరెడ్డి కీ ఘన స్వాగతం పలికిన వైసీపీ నేతలు



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పంలో కళ్యాణ మండప ప్రారంభోత్సవానికి విచ్చేసిన చిత్తూరు జిల్లా గౌరవ మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైసీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ , కౌన్సిలర్లు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొని మంత్రి గారికి స్వాగతం పలికారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలపై పోస్టర్ ఆవిష్కరణ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** సాహిత్య, సాంస్కృతిక , సామాజిక సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెంలో బుద్దాల కన్వెన్షన్ సమావేశ మందిరంలో డిసెంబర్ 16,17 తేదీల్లో జరగబోయే " ప్రపంచ తెలుగు సాహిత్య - కళా ఉత్సవాలు" కు సంబంధించిన పోస్టర్ను కార్వేటినగరం మండల విద్యాశాఖాధికారి విజయ కుమార్ కార్యాలయంలో ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరణం గిరిబాబు , మహిళా కార్యదర్శి కె.మాధురి, సహాయ కార్యదర్శి కె. గణేష్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 గంటలపాటు నాన్స్ టాప్ గా జరిగే ప్రపంచ రికార్డు కార్యక్రమంలో కవులు, కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కరణం గిరిబాబు ఆకాంక్షించారు.

## శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇంచార్జి వినుత కోటా ఆధ్వర్యంలో కొత్త ఓటర్లు నమోదు కార్యక్రమం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**
డిసెంబర్ 9 న కొత్త ఓటరు నమోదు ప్రక్రియ చివరి రోజు గడువు కావడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణం బస్టాండ్ సర్కిల్ వద్ద క్యాంప్ నిర్వహించి విద్యార్థులు , అర్హత ఉన్న ప్రజలకి ఓటరు నమోదు పై అవగాహన కల్పించి జనసేన పార్టీ ఐటీ సభ్యులు ద్వారా ఓటు లేని వారికి ఓటరు నమోదు చేయించడం జరిగింది. అలాగే ప్రజలకి తమ ఓటు ఉందో లేదో పరిశీలించుకునే అవగాహన కల్పించడం జరిగింది. ఈ ఆమె సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ప్రజల తలరాతలు నిర్దేశిస్తుందని , ఓటు విలువ అందరూ గ్రహించాలని , అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ డిసెంబర్ 9 వ తేదీ లోపు ఓట్లు నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు ఉంటే చేసుకోవాలని ,అలాగే ఓటరు లిస్టులో దొంగ ఓట్లు ఉన్నట్లైతే అభ్యతరలు తెలపాలని, గ్రామ, వార్డు స్థాయిలో జనసేన నాయకులు, జనసైనికులు పరిశీలించి ఈ ప్రక్రియ పూర్తి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్ ,శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, రవి కుమార్ రెడ్డి , పేట చంద్ర శేఖర్, నాయకులు లక్ష్మి, రాజ్య లక్ష్మి , కవిత , శారద ,గాయత్రి , జ్యోతి రామ్, ఉదయ్ , రాజేష్, సురేష్, దినేష్ , తదితరులు పాల్గొన్నారు,



## రక్తదానం అనేది మనందరి సమాజ బాధ్యత



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్వేటి నగరం ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన రక్తదాన శిబిరము ఏర్పాటు చేయడము జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానము అని తెలియజేశారు. రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు అపోహలు గురించి స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ వివరించారు. రక్తదానం అందరి సామాజిక బాధ్యత అని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 42 మంది రక్త దాతలు, అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, సుబ్బారావు, డాక్టర్ బాబు, ఎస్ కార్తీక్, శివరామకృష్ణ, లావణ్య, విశ్వనాథ రెడ్డి, ప్రసాద్, ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ బాబు రవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులు అన్ని రంగాల్లో ముందుండాలి

**: ఎంపీపీ లతా బాలాజీ**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మానసిక వికలాంగులు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంపీపీ లతా బాలాజీ అన్నారు, ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మానసిక వికలాంగుల పాఠశాలతో సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైకల్యం కలిగిన పిల్లల తల్లిదండ్రులు బాధపడకూడదు అన్నారు. వారిని ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలియజేశారు. కేంద్రంలో చదువుతున్న దివ్యాంగుల పిల్లలకు వినికిడి లోపం, దృష్టి మాంద్యం గల విద్యార్థులకు జీవన్ కుమార్, యోగేశ్వరి దిలీప్ కుమార్, ధనుష్ ,పునీత్ కుమార్ పరికరాలు అందజేయడం జరిగింది. అనంతరం ఎంపీడీవో మోహన్ మురళి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కిఆత్మస్థైర్యమే అయుధమని తెలిపారు. భవిత పాటశాలకు ఎంపీపీ లతా బాలాజీ ర్యాంపు, గ్రిల్ వర్క్ ఏర్పాటు చేయడంపై ఆయన్ని అభినందించారు. ఉపాధ్యాయులు సహాయ సహకారాలు భవిత కేంద్రమునకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయ వర్మ నాగభూషణం,సిఆర్పిహెచ్ఎం కోటీశ్వరావు జడ్పీ హైస్కూల్ బాలికల ఉపాధ్యాయురాలు గాయత్రి దేవి, టీచర్ నాగభూషణం, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాదియ సర్వేగం, కిరణ్ కుమార్, యశోద ఫిజియోథెరపీ కిషోర్ సహిత విద్య ఉపాధ్యాయురాలు సింధుజ ధనుంజయులు సిఆర్పిలు గణేష్, కార్తీక్, మీనాక్షి ,మీనా ఎంఆర్పి సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం తుమ్మలగుంట లోని వారి నివాసం వద్ద ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను, విజేతలకు అందించే ట్రోఫీలను చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ గ్రామ, వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు అంచెలుగా నిర్వహించే పోటీలలో ప్రతి ఒక్క క్రీడాకారుడు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు మంచి భవిష్యత్తును కల్పించాలన్న సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకుంటే అందుకు తగిన క్రీడా సామాగ్రిని కూడా పూర్తి ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సరదాగా ఆడుకునే కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యాట్మింటన్, క్రికెట్ ఆటలను ప్రధానంగా ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ ఆటలు తెలిసిన క్రీడాకారులు పోటీలకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, జిల్లా పీఈటీల సంఘం కార్యదర్శి బొందు సుబ్రమణ్యం రెడ్డి, స్విమ్మింగ్ కోచ్ చక్రవర్తి, రెజ్లింగ్ కోచ్ లు సాయిసుమతి, హిందూజ, వాలీబాల్ కోచ్ మహాజాజ్ లు పాల్గొన్నారు.



## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

### ప్రధాన ఆచార్యులు మోహిద్దీన్ భాష



**పాకాల, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఆధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పై శ్రద్ధ చూపాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు మొహిద్దిన్ భాష అన్నారు. గురువారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు బిఏ, బీకాం, బిఎస్సీ మూడు సంవత్సరాల విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన ఈ సమావేశంలో విద్యార్థులతో కళాశాలలో చేపడుతున్న బోధన పరీక్షల గురించి వివరించారు. విద్యార్థులు హాజరు పరీక్షల్లో సాధించిన మార్కులు క్రమశిక్షణ వాటి గురించి తరగతుల వారీగా ఆధ్యాపకులు తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సురేంద్ర సమన్యాయకర్త రమేష్ కుమార్, అకాడమిక్ సమన్వయకర్త ఈశ్వర్ బాబు రవి నాయుడు, ఆధ్యాపకులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దారి సమస్యను పరిష్కరించిన సర్పంచ్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మేపల్లి పంచాయతీలోని చిన్న బొమ్మయపల్లి గ్రామానికి దారి విషయమై 13 సంవత్సరాలుగా సమస్యగా ఉండేది. దారి సమస్యపై పెద్ద బొమ్మేపల్లి, చిన్న బొమ్మేపల్లి గ్రామస్తులు డిప్యూటీ సీఎం నారాయణస్వామి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో నారాయణస్వామి స్థానిక సర్పంచ్ చొక్కా గోవిందయ్యకు సమస్యను పరిష్కరించాలని తెలియజేయడంతో సర్పంచ్ గ్రామస్తులతో గురువారం చర్చించి పరిష్కార మార్గాలను ఏర్పాటు చేయడంతో గ్రామానికి దారి సమస్య పరిష్కారమైందని సర్పంచ్ తెలిపారు. గ్రామస్తులు పలువురు సర్పంచును అభినందించారు.

## ఏర్పేడు మండలంలో బాధితులకు సిపాయి భరోసా



**తిరుపతి అర్బన్ మేజర్ న్యూస్**

ఏర్పేడు మండలం ఇసుక తాగేది గ్రామపంచాయతీ రామాపురం గ్రామంలో గురువారం వరద బాధితులకు సిపాయి భరోసా అందించడం జరిగింది. ఈ సిపాయి భరోసా కార్యక్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, మండల ఇన్చార్జి కిషోర్ రెడ్డి, సర్పంచి కందాటి గుర్రమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణి, సీనియర్ నాయకులు ప్రభాకర్, మునిరత్నం రెడ్డి, ముని రెడ్డి, మహేష్ అంకమ్మ, హేమాద్రి దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణం పల్లి గ్రామంలో...** ఏర్పేడు మండలం కృష్ణం పల్లి గ్రామం నందు స్వర్గస్తులైన సులోచనమ్మ కుటుంబాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి సిపాయి భరోసా కింద 40 నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటమును రెడ్డి, డాక్టర్ బాబు, సర్పంచ్ గాది రాజేశ్వరి, కెరటారెడ్డి, బలరాం రెడ్డి, మురగ రెడ్డి, దాము, పెంచల్ రెడ్డి, చలపతి,, మునిరెడ్డి, ముని రాంరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పునరావాసాల్లోని వారికి సరకుల పంపిణీ



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్**

వరదయ్యపాలెం మండలంకు చెందిన 850 కుటుంబాలు వరదల కారణంగా గత మూడు రోజుల నుండి ప్రపునరావాస కేంద్రము నందు తల దాచుకున్నారు.850 కుటుంబాలకు బియ్యం,ఒక కిలో కంది పప్పు,ఒక కిలో పామాయిల్,ఒక కిలో ఉల్లిగడ్డలు,ఒక కిలో బంగాళా దుంపలను స్థానిక సత్యవేడు శాసన సభ్యులు కోనేటి ఆదిమూలం,తహశీల్దార్ గౌరీశంకర్ రావు,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం,రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,సర్పంచ్ జ్యోతి,వైసీపీ మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి,తదితరులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న వారు,స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ నేత కలవగుంట భరత్ రెడ్డి దంపతులకు ఎమ్మెల్యే దీవెనలు



భరత్ రెడ్డి కుమార్తెను ఆశీర్వదిస్తున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండల వైఎస్ఆర్సిపి నాయకుడు జాతీయ వినియోగదారులు హక్కులు కమిషన్ ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి కుమార్తెకు ఎమ్మెల్యే దీవెనలు ఇవ్వడం జరిగింది. ఇటీవల భరత్ రెడ్డి దంపతులు ఆడబిడ్డకు జన్మనిచ్చారు, ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే భరత్ రెడ్డి కుమార్తెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు సలీం, జయ శ్యామ్, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రతి ఇంటి వద్దకి ప్రభుత్వ వైద్య సేవలు డాక్టర్ సంధ్యా జాన్

**గుడిపాల, మేజర్‌న్యూస్:**
గుడిపాల మండల కేంద్రంలో వసంతాపురం గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ సంధ్యా జాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యా జాన్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ సంధ్యా జాన్ తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 67మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యా జాన్ , జబసిల్వి , చంద్ర ,ఉమామహేశ్వరి, సుజమ్మ ,104 ప్రవీణ్ సిబ్బంది ,రోగులు పాల్గొన్నారు.



## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు వేయు ప్రక్రియ పై ప్రజలకు అవగాహన



గుడిపాల ,మేజర్ న్యూస్. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గుడిపాల మండల అన్ని పోలింగ్ కేంద్రాలకు తాసిల్దార్ ఆధ్వర్యంలో ఓటు వేసే ప్రక్రియను కల్పించనున్నారు . 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తాసిల్దార్ రాజేంద్రప్రసాద్ తెలిపారు . ఈవీఎంల ద్వారా ఓటు వేసే ప్రక్రియ జరుగుతుందని కార్యక్రమానికి హాజరైన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ పాల్గొని ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటర్లకు ఓటు వేసే అవగాహన కల్పించారు. ఈవీఎంల ద్వారా దొంగ ఓట్లు వేసే వీలు లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు

## యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం భైరవ ఎస్టీ కాలనీ లో నివాసముంటున్న రెండు కుటుంబాలు పరిస్థితి దీనంగా మారడంతో వారికి యువనేస్తం తరపున చెరో 25 కేజీలు చొప్పున 50 కేజీలు బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు దాతలు సహాయంతో అందివ్వడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా పడడంతో భైరవ ఎస్టీ కాలనీలో నివాసం ఉన్నటువంటి బుజ్జమ్మ మరియు మమత కుటుంబాలకు కూలి పని లేక ఆర్థిక పరిస్థితి బాగోలేక, పూట గడవడానికి కష్టంగా ఉందని తెలుసుకొని యువనేస్తం తరపున వారికి 50 కేజీలు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు కూరగాయలను అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. పేదలను ఆదుకోవడానికి ముందుకు రావాలని దాతలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ నాగమణి వాలంట్రీలు వెంకటేష్, హేమ, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత పంటల ప్రాథమిక నివేదిక



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ :** వరదయ్యపాలెం మండలం లోని గ్రామాల్లో పర్యటించిన వ్యవసాయ అధికారిణి సుహార్ లత గురువారంసాయంత్రం వరకు వరి పంట780 ఎకరాలు నీట మునిగినట్లు,కోతలు మరియు ఇసుక మేట్లు కలిపి 95 ఎకరాలు గా గుర్తించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి,మురళీ రెడ్డి,వివిఎలు సుమన్,పవన్ లు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం పోలి పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వయ్యాల కృష్ణారెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటున్నారని తెలియజేశారు, వివిధ పథకాల ద్వారా ప్రజలకు మంచి చేయడం అనేది చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి సచివాలయ కన్వీనర్ మావిళ్ళపల్లి వెంకటేష్. గుణ. అశోక్ ప్రకాష్. కోటి. పాపయ్య గ్రామ వాలంటీర్లు సెక్రటరీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులలో క్రీడా నైపుణ్యం పెంపోందిచడానికి స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులలో క్రీడానైపుణ్యాలను పంపొందించడానికి మండలము లోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత మరియు పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్స్ గురువారం సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ లీలారాణి మాట్లాడుతూ... మన ప్రభుత్వం విద్యార్థులకు వాలీబాల్, త్రోబాల్, బాస్కెట్ బాల్,హ్యాండబాల్,టెన్ని కాయిట్, చెస్,షాట్టపుట్ 1,2,3, మరియు 4 కేజీ లవి, ఫుట్బాల్ మొదలైనవి ఉన్నాయని కావున విద్యార్థులు మెటీరియల్ను సద్వినియోగం చేసుకొని మంచి క్రీడాకారులుగా ఎదిగి కన్నా తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు సంపాదించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఎం ఈ ఓ -2 సి. బాలసుందరం మాట్లాడుతూ మెటీరియల్సను ఉపయోగించికొనేసి విద్యార్థుల మానసికవికాసాని, పోటీతత్వాన్ని అలవారచు కోవాలని సూచించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ దినేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జగనన్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా చెన్నై జానకి నటరాజన్ నేత్రాలయ హాస్పిటల్ వారు కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో 23 మందికి కంటి పరీక్షలు చేశామని తెలిపారు. అందులో 6 మందిని కంటి ఆపరేషన్ కు ఎంపిక చేశామన్నారు. ఈ నెల 11వ తారీఖున జానకి నటరాజన్ ఆసుపత్రి వారి బస్సులో చెన్నై కు తీసికెళ్ళి కంటి ఆపరేషన్ చేసి, అందరికి అద్దాలు ఇచ్చి, వారిని తిరిగి తెచ్చి వదలడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో చెన్నై అప్తలమిక్ అధికారులు ఆంజనేయులు, అబ్బాస్, సదుం ఆప్తలమిక్ అధికారి నరసింహులు, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీహెచ్ఓ కాంతమ్మ, సూపర్వైజర్ పంకజ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు పై విస్తృత అవగాహన కార్యక్రమాలు

**ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్:** ఓటు హక్కు నమోదు, ఆవశ్యకత అంశాలపై ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ మార్గనిర్దేశంలో చిత్తూరు నగరపాలక సంస్థ పరిధి లోని పోలింగ్ కేంద్రాలు, కళాశాలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. వార్డు స్థాయిలో వార్డు సభల ద్వారా, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సంబంధిత సూపర్వైజర్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గురువారం పివికేఎన్ కళాశాలలో ఓటు హక్కు నమోదుపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. 18 సంవత్సరాలు పూర్తయిన వారు ఓటు ఎందుకు నమోదు చేసుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఆవశ్యకత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు తప్పనిసరిగా ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. వార్డు సభల్లో ఓటు హక్కు నమోదు, సవరణల అంశాల పైన స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ మీరా సాహెబ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**పలమనేరు, మేజర్ న్యూస్:**
రూరల్ మండలంలో అయ్యంరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గురుమూర్తి తన తండ్రి దండపల్లి క్రిష్ణప్ప 6వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడ అయ్యంరెడ్డిపల్లి, శ్రీరంగరాజపురం, సాంబార్ పూర్ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు 100 మంది విద్యా సామాగ్రిని అయన కుమారులైన రామమూర్తి, జగదీశ్వర్, గురుమూర్తి వారి కుటుంబ సభ్యులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఏర్పేడు మండలంలో బాధితులకు సిపాయి భరోసా..

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:**

ఏర్పేడు మండలం ఇసుక తాగేది గ్రామపంచాయతీ రామాపురం గ్రామంలో గురువారం వరద బాధితులకు సిపాయి భరోసా అందించడం జరిగింది. ఈ సిపాయి భరోసా కార్యక్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, మండల ఇన్చార్జి కిషోర్ రెడ్డి, సర్పంచి కందాటి గుర్రమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణి, సీనియర్ నాయకులు ప్రభాకర్, మునిరత్నం రెడ్డి, ముని రెడ్డి, మహేష్ అంకమ్మ, హేమాద్రి దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కృష్ణం పల్లి గ్రామంలో... ఏర్పేడు మండలం కృష్ణం పల్లి గ్రామం నందు స్వర్గస్తులైన సులోచనమ్మ కుటుంబాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి సిపాయి భరోసా కింద 40 నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటమును రెడ్డి, డాక్టర్ బాబు, సర్పంచ్ గాది రాజేశ్వరి, కెరటారెడ్డి, బలరాం రెడ్డి, మురగ రెడ్డి, దాము, పెంచల్ రెడ్డి, చలపతి, మునిరెడ్డి, ముని రాంరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సహాయం



అయ్యప్ప స్వాములకు ఆర్థిక సహాయం చేస్తున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణం అయ్యప్ప భక్తులకు శబరిమల యాత్రకు వెళ్లడానికి కావలసిన ట్రాన్స్పోర్ట్ మరియు భోజన నిమిత్తం గురువారం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శబరిమల యాత్రను శుభప్రదంగా ముగించుకొని అయ్యప్ప స్వామి ఆశీర్వాదం పొందాలని కోరుకుంటున్న అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్ భాస్కర, తిరుకాల మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**



మండలంలోని బొమ్మ య్యగారి పల్లి గ్రామపంచాయతీ వైఎస్సార్సీపీనాయకులు ఇజాజ్ బాషా, ముజీబ్ బాషా కుటుంబాన్ని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్ పరామర్శించారు. వైఎస్సార్సీపీ నాయకులు ఇజాజ్ బాషా, ముజీబ్ బాషాల తల్లి మెహరూన్ బీ గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వున్నారు. బుధవారం వారు స్వగృహానికి చేరుకోవడంతో వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కార్యకర్తల కుటుంబాలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎళ్ల వేళల అండగా ఉంటారని అన్నారు.

## విప్పమానుపట్టెడులో జల జీవన్ కమిటీ ఏర్పాటు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:**

రేణిగుంట మం డలం విప్పమాను పట్టడు గ్రామపంచాయతీ వేమాపురం సంజీవరెడ్డి కాలనీలో జలజీవన్ కమిటీని ఏర్పాటు చేశారు. గురువారం గ్రామంలో తొమ్మిదిమంది గ్రూప్ సభ్యుల కూడిన సభ్యులను గ్రామ సచివాలయం సెక్రటరీ ఇంజనీర్ అసిస్టెంట్లు సభ్యులుగా చేరుస్తూ జలజీవన్ మిషన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వార్డు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాదాల పంపిణీలోని
# లోటుపాట్లకు బాధ్యులెవరు...?

### - టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్

**తిరుపతి మేజర్ న్యూస్ :**



తిరుమల తిరుపతి దేవస్థానంలోని అన్నప్రసాదాల పంపిణీలోని లోటుపాట్లకు బాధ్యులు ఎవరని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ప్రశ్నించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహ యాదవ్ మాట్లాడారు. తిరుమల శ్రీవారి నాలుగు మాడవీధుల్లో గుమగుమలాడే సువాసనలు మీ పాలనలో ఏమయ్యాయి అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టీటీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలన్నారు. వెంగమాంబ అన్నదాన సత్రంలో ఉడకని అన్నప్రసాదాల పంపిణీలో ఫిర్యాదులపై చర్యలు ఏవి అని ప్రశ్నించారు. 600 కోట్ల రూపాయల అన్న ప్రసాదాలకు ఖర్చు చేస్తున్నప్పుడు నాణ్యత ఎందుకు పాటించరు అని టిటిడి పాలకమండలిని ప్రశ్నించారు. ఇకపై టిటిడి అన్నప్రసాదాల సరఫరా భవనంలోనే పాలకమండలి సభ్యులు కూడా భోంచేయాలని సూచించారు. తిరుమలలో భక్తుల అసౌకర్యాలను గుర్తించి వెంటనే ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్న ప్రసాదాల తయారీ, పంపిణీలో నిపుణులతో కమిటీ వెయ్యాలని టీటీడీకి నరసింహ యాదవ్ సూచించారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్ యాదవ్, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం, సుబ్బు యాదవ్ మనోహర్ ఆచారి పాల్గొన్నారు.

# కార్తీకమాస వన మహోత్సవ ఆహ్వానం

### 17న చిత్తూరు కేంద్రంగా గాండ్ల కులస్థుల ఆత్మీయ సమావేశం



**పలమనేరు, మేజర్ న్యూస్:**

చిత్తూరు జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 17వ(ఆదివారం) తారీకున నాగయ్య కళాక్షేత్రం, చిత్తూరులో కార్తీకమాస వనసమారాధన వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బీ విశ్రాంతి భవనంలో జిల్లా గాండ్ల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు ఆర్.భూపేష్ గోపీనాథ్ హాజరై ఇక్కడి గాండ్ల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా కలసి ఆహ్వాన పత్రికలు గురువారం సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా గాండ్ల కుటుంబ సభ్యులు ఐక్యమత్యంతో కలిసి కార్తీక వన మహోత్సవం నిర్వహిస్తున్నారని,ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది ఘనంగా నిర్వహించడానికి అందరి తోడ్పాటు అవసరమన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రానున్న తరానికి మన కులస్థుల సంస్కృతి సాంప్రదాయాలు కొనసాగేందుకు తోడ్పడుతుందన్నా రు. జిల్లా నలుమూలల నుంచి గాండ్ల కులస్తులు రావడానికి తగిన రవాణా సౌకర్యం కూడా కల్పిస్తు_న్నామన్నారు. రానున్న రోజులలో కూడా కులస్థుల ఐక్యతకు అవసరమైన సేవా కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. చిత్తూరు కార్యక్రమంలో గాండ్ల కులస్థ ల పిల్లల, యువతకు నాట్యం,డాన్స్,పాటలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా గాండ్ల సంఘం ప్రధాన కార్యదర్శి టి.కే.షణ్ముఖం, కానిపాకం గిరి, పలమనేరు కమిటీ సభ్యులయిన మున్సిపల్ కౌన్సిలర్ కోదండరామయ్య,గోపి, ఆకుల కుమార్,మూర్తి, కేశవులు, గురు కుమార్, రామప్ప, సుబ్రహ్మణ్యం, గోవింద శెట్టి,మునిరాజ్, రామమూర్తి, పలని లు పెద్ద ఎత్తున గాండ్ల కులస్థులు పాల్గొన్నారు.

## పేదలకు డబుల్ వాటర్ ప్రూఫ్ టెంట్స్ వితరణ



డబుల్ వాటర్ ప్రూఫ్ టెంట్స్ అందజేస్తున్న తహసున్నీషా భేగం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

ఓటేరులోని గంగిరెద్దుల కాలనీలో నివాసముంటున్న నిరుపేదలకు ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత తహసున్నీషా భేగం గురువారం డబుల్ వాటర్ ప్రూఫ్ టెంట్స్ వితరణ చేసి చేయూతని చ్చారు. గంగిరెద్దుల కాలనీలో నిరుపేదలకు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా వారి పూరి గుడిసెలు తడిచి ఇళ్లు నీట తడితో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నిరుపేదల కష్టాలను గుర్తించిన తహసున్నీషా భేగం తన సొంత సొమ్ములతో ఒక్కొక్కటి రూ.2000లు విలువ చేసే డబుల్ వాటర్ ప్రూఫ్ టెంట్స్ ను 12 మంది కుటుంబాలకు అందజేసి ఆదరించారు. ఈ కార్యక్రమంలో ఆ ట్రస్ట్ సభ్యులు మౌల, సుజాత, స్థానిక నేతలు ఓటేరు కృష్ణ, రామకృష్ణ, పద్మనాభం రెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ మేధా గురుదక్షిణమూర్తి అభిషేకం

### - దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం కార్తీక మాసం సందర్భంగా శ్రీ మేధా గురు దక్షిణామూర్తికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ గురుదక్షిణామూర్తి అభిషేకంలో దేవస్థానం ఛైర్మన్

## దేశ వ్యాప్తంగా సంక్షేమ పథకాల అమలు



గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అధికారులు డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన దృశ్యం

**కుప్పం, మేజర్ న్యూస్:**
దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గ్రామీణ ప్రాంత ప్రజలు అవసరాల దృష్టా అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని బీజేపీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తులసీ నాథ్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం కుప్పం మండలం ఉర్ల ఓబనపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అధికారులు డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.

## తహసిల్దారును సన్మానించిన చక్రధర సిద్ధాంతి



తహసిల్దారును సన్మానిస్తున్న చక్రధర్ సిద్ధాంతి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**
నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెదురుకుప్పం తహసిల్దార్ ఆర్ జయంత్ కుమార్‌ను జ్యోతిష్యులు దైవాగ్నరత్న డాక్టర్ చక్రధర్ సిద్ధాంతి గురువారం సన్మానించారు. అనంతరం ఆయనను ఆశీర్వదించి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## పాఠశాలలకు విడుదలైన నిధులను ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా ఖర్చు చేసుకోవాలి



పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.పిల ను ఉద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం

**పాకాల, మేజర్‌న్యూస్:**
తిరుపతి జిల్లా పాకాల మండలం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్య బట్టి నిధులు వచ్చాయని,వాటిని పాఠశాలలో మరుగుదొడ్ల ,త్రాగునీటి సౌకర్యం, తరగతి గదులు మరమ్మతులు కొరకు ఉపయోగించుకో వాలని ప్రభుత్వం మార్గ దర్శకాలు విడుదల చేసిందని, ఆ ప్రకారం ఖర్చు చేసుకోవాలన్నారు.వీటికి సంభందించిన బిల్లులు, ఒచర్స్ అప్లోడ్ చేసుకోవాలని అన్నారు.అనంతరం వీటిని ఆఫీస్ కి చేర్చాలని అన్నారు. మౌళిక వసతులు కొరకు మాత్రమే ఈ గ్రాంట్స్ ను ఖర్చు చేరుకోవాలని పేర్కొన్నారు. యమ్.ఈ.ఓ.2 లింగయ్య మాట్లాడుతూ ఈ నెల 21 లోపు పాఠశాలల్లో మరమ్మతులు పూర్తి చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.పి.లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్



టిడిపి శ్రేణులు అన్నదానం చేస్తున్న దృశ్యం

**గుడిపాల, మేజర్ న్యూస్:**
గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 148వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది పేద ప్రజ లు కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. అన్నా క్యాంటీన్ కు భోజనం వితరణ గుడిపాల యువత ప్రధాన కార్యదర్శి చెల్లా కుమారుడు దుర్గాప్రసాద్ పుట్టిన సందర్భంగా వారిచే భోజన విస్తరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భోజనం తిన్న తర్వాత దుర్గాప్రసాద్ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ చౌదరి ,మండల ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ ,కార్యదర్శి కిట్టు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి సహాయ సహకారాలతో

## పలు గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ



అంధకారంలో ఉన్న గ్రామాలకు విద్యుత్ మరమ్మతులకు జేసీబీ జేసీబీతో పనులు చేస్తున్న అధికారులు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**
మీచౌంగ్ తుఫాన్ ఎఫెక్ట్ వరదయ్యపాలెం మండలం అతలాకుతలం అయిన పరిస్థితి అందరికి తెలిసిందే! మూడు రోజులు కనీస మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడిన ప్రజలు, ఐదు రోజులు కావొస్తున్న ఎంపిడిఓ,తహశీల్దార్ కార్యాలయాలు, ఇందిరానగర్ ఎస్ టీ కాలనీ,రాజీవ్ నగర్,లక్ష్మీపురం, శ్రీనివాసపురం(మిట్ట హరిజనవాడ),గోపాల్ రావు కాలనీ,చెన్నవారపాలెం, కాంబాకం,సి ఎల్ఎన్ పల్లి మొదలగు గ్రామాలలో విద్యుత్ సరఫరా రాకపోవడంతో అక్కడి ప్రజల పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్న వరదయ్యపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి విద్యుత్ మరమ్మతుల కోసం తనవంతు బాధ్యత గా జేసీబీ ఏర్పాటు చేసారు.మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్ రెడ్డి,ఆడిపూడి సుదర్శన్ రెడ్డిలు విద్యుత్ అధికారులు మరియు సిబ్బందికి ఏమి కావాలో దగ్గర ఉండి చూసుకున్నారు.టీడీపీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి విద్యుత్ పునరుద్ధరణకు చూపిన చొరవకు ప్రజలు కొందరు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తాం: ఎంపీపీ



వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**
పేదలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందజేస్తామని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. గురువారం బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీలో రెండవ విడుత గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు పేదలందరికీ అందేలా సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు చూసుకోవాలని కోరారు. రామచంద్రా పురం కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే చెరువు కింద హరిజన వాడకు చెందిన లక్ష్మీదేవి, సుబ్బయ్య కుమార్తె జ్యోతి ప్రభుత్వం అందించే వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, వైస్ ఎంపీపీ విజయశేఖర్, మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, వైఎస్సార్సీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోటా వెంకటరమణ, డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు ప్రకాష్ రెడ్డి, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, కరీముల్లా, సైపుల్లా ఖాన్, ఇజాజ్ బాషా, ఎన్.సుబ్రమణ్యం, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి యాబై వేలు ఆర్థిక సాయం

**- జి జే యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్మోహన్**



అన్నదాన కార్యక్రమానికి యాబై వేలు ఆర్థిక సాయం అందిస్తున్న జి జే యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**
అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ యాబై వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. చిత్తూరు నగరంలోని అయ్యప్ప స్వామి భక్తులకు ఈనెల 20 వ తేదీన 39 వార్డు, డి.ఐ. రోడ్డు ఎంబిఆర్ కాంప్లెక్స్ వద్ద అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ లక్ష్మీ నగర్ కాలనీ నందు గల జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ నందు అయ్యప్ప స్వామి భక్తులకు యాబై వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.

## అత్యాధునిక టెక్నాలజీ ఆర్.వి సొంతం

### - దేశంలోనే తొలిగా తిరుపతిలో రెఓరియా ఈసీ1100 యంత్రం ప్రారంభం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
దేశంలోనే మొట్టమొదటిసారిగా కరకంబాడి రోడ్డులోని ఆర్ వి డిజిటల్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ, ఫుజి ఫిలిం సంస్థ ప్రతినిధులు రెఓరియా ఈసీ1100 యంత్రన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్వి డిజిటల్స్ ఎండి రాధాకృష్ణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల అనుభవంతో డిజిటల్ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్వి డిజిటల్స్‌లో తగిన మార్పులు చేసుకుంటూ ప్రారంభించిన మూడున్నర సంవత్సరాలలోనే తిరుపతి నుండి రాయలసీమ, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేట్ సంస్థలకు సంబంధించిన గ్లో సైన్ బోర్డ్స్, ఎల్ఈడి బోర్డ్స్, ఫ్యాబ్రిక్ బోర్డ్స్, షోరూం డిస్ప్లే, క్లాడింగ్ వర్క్స్, కంప్లీట్ బ్రాండింగ్ లను ఆర్వి డిజిటల్స్ లో తయారు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ డిజిటల్ కేంద్రంలో లేనివిధంగా ఆర్ వి డిజిటల్స్ లో ప్రపంచంలోనే పేరుగాంచిన ఫుజి ఫిలిం సంస్థ రూపొందించిన అత్యాధునిక టెక్నాలజీతో రెఓరియా ఈసీ 1100 యంత్రాన్ని 60 లక్షల వెచ్చించి జపాన్ దేశం నుండి దిగుమతి చేసుకున్నామన్నారు. ఈ యంత్ర సహాయంతో ఒక నిమిషానికి 100 షీట్లను ఆకర్షణీయంగా డిజిటల్ ప్రింటింగ్ చేయొచ్చన్నారు. ఇప్పటి వరకు దాదాపు మూడు కోట్ల రూపాయలకు విలువైన నూతన టెక్నాలజీతో కలిగిన డిజిటల్ ప్రింటింగ్ ఎక్విప్మెంట్ ను ఆర్వి డిజిటల్స్ లో వినియోగిస్తున్నామన్నారు. యజమానిలా కాకుండా కార్మికులు అందరితో కలిసి ఖచ్చితమైన నైపుణ్యతతో వినియోగదారుల సంతృప్తే లక్ష్యంగా ఆర్వి డిజిటల్స్ పనిచేస్తుందన్నారు. ఆర్వి డిజిటల్స్ సేవలు ఉపయోగించుకుంటూ వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఆర్ వి డిజిటల్ లోని రెఓరియా
ఈసీ 1100 యంత్రాన్ని ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు

# కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం కత్తిర పల్లి పంచాయతీలో ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ల్యాబ్ ను క్షుణంగా పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ మలేరియా వ్యాధి వ్యాప్తి చెందకుండా, అదేవిధంగా దోమ కాటు వలన వచ్చే జ్వరాలైన డెంగ్యూ చికెన్ గునియా ఫైలేరియా మొదలగు వ్యాధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, నీటి నిల్వలలో లార్వాలు పెరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, జ్వర పీడితులకు రాపిడ్ కిట్ ద్వారా గాని, స్లైడ్ ద్వారా గాని వ్యాధి నిర్ధారణ చేసి ట్రీట్మెంట్ ఇవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా సూపర్వైజర్ స్టాఫ్ కూడా ఫీల్డ్ లో తనిఖీలు చేపట్టి.. డ్రై డే ఫ్రైడే పక్కా జరిగే విధంగా, ఏఎన్ఎం కు ఇచ్చిన యాప్ ని అప్డేట్ చేయించే విధంగా వారికి తోడ్పాటున అందించవలసిందిగా



కోరడమైనది.. అదేవిధంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ జయరామయ్య మాట్లాడుతూ ప్రజల్లో పూర్తిగా అవగాహన కలగజేయాలని.. గర్భకాలంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన కఠిన శిక్షలకు గురి కాగలరని తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్విమ్స్ విద్యార్థికి డాక్టరేట్ ప్రదానం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీలో ఫిజియాలజి విభాగంలో పరిశోధన విద్యార్థి మనోహరన్ హరిప్రియకి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి.హెచ్.డి) పట్టాను ప్రధానం చేసినట్లు స్విమ్స్ డైరక్టర్ డాక్టర్ అర్ వి కుమార్ తెలిపారు. మనోహరన్ హరిప్రియ మెడికల్ ఫిజియాలజి విభాగం క్రింద ఫిజియాలజి ఎఫెక్ట్స్ ఆఫ్ హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ ఆన్ ఆక్సిడేటివ్ స్ట్రేస్ మార్కర్స్ ఇన్ పేషంట్స్ విత్ కరోనరీ ఆర్టరి డిసీస్ అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. ఆమె ప్రొఫెసర్, చీఫ్ గైడ్ డాక్టర్ ఎన్.శర్వాణి పర్యవేక్షణలో సమర్పించారు. ఈ గ్రంథాన్ని యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ పరిశీలించి పి.హెచ్.డి. డిగ్రీ ప్రధానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వనజాక్షమ్మ గురువారం అధికారంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పరిశోధన విద్యార్థి మనోహరన్ హరిప్రియను స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్, డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, అభినందనలు తెలియజేశారు.

## 11న డైట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లాస్థాయి సంగీత, నాటక పోటీలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలోని జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు ఈనెల 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపల్ డా. వి. శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు ప్రతిభగల విద్యార్థులను జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య సంస్థలకు చెందిన అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 9, 10, 11, 12 వ తరగతి చదువుతున్న విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొనడానికి అర్హులన్నారు. మొత్తం 10 కళారూపాల్లో పోటీలు ఉంటుందన్నారు. గాత్ర సంగీతం (సాంప్రదాయ, జానపద) వాద్య సంగీతం (పర్కసీన్, మెలోడీక్) నాట్యం (సాంప్రదాయ, జానపద) విభాగాల్లోనూ ద్విమితీయ, త్రిమితీయ చిత్రణ, సాంప్రదాయ బద్ధ ఆట బొమ్మలు, ఆటలు,నాటకం (ఏకపాత్రాభి నయం) విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఒక విద్యా సంస్థ నుండి ఒక్కొక్క కళా రూపంలో ఒక బాలుడు మరియు ఒక బాలిక మాత్రమే విడివిడిగా పాల్గొనాలన్నారు. గత సంవత్సరం 2022 లో జరిగిన కళా ఉత్సవ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విజేతలు ఈ ఏడాది పోటీలకు అనర్హులన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు కళారూపానికి సంబంధించిన అవసరమైన సామాగ్రిని వారే తెచ్చుకోవాలన్నారు. ప్రతి కళారూపానికి ఐదు నిమిషముల సమయం ఇవ్వబడు తుందన్నారు.ఆసక్తి గలవారు డైట్ అధ్యాపకులు పి.నిర్మల 9985837519 ,ఎన్. సునీత 94 926 33 001,పిఎస్ అనిత 7780 229110 లను ఫోన్ లేదా వాట్సప్ ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. పోటీలో పాల్గొనేవారు తమ వివరాలను పోటీ అంశాన్ని పై తెలిపిన వారితో పాటు డైట్ మెయిల్‌కు పంపించాలని కోరారు. పోటీదారులు ఉదయం తొమ్మిదిన్నర గంటలకు డైట్ కు చేరుకోవాలన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయం నందు ధ్వజ స్థంభం ప్రతిష్ఠ

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్ :** చావాలి లింగమ నాయుడు(సిఎల్ఎన్)పల్లె నందు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గురువారం(7-12-2023)నాడు ద్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం ఉదయం 09:00 గంటలకు ఘనంగా నిర్వహించారు.ఆలయ నిర్మాణం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విషయం విధితమే! ఈ కార్యక్రమంలో ఎన్నం విజయ్ భాస్కర్-మాజీ సర్పంచ్ వసంత దంపతులు,ఎన్నం త్యాగరాయం -సురేఖ దంపతులు, ఎన్నం మోహన్ రావు -రేఖ దంపతులు,ఎన్నం రాజేంద్రప్రసాద్ -ఎంపీటీసీ ఉషారాణి, రవి రెడ్డి-మాజీ సర్పంచ్ మంజుల,గ్రామస్థులు ధ్వజ స్థంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



**తిరుమల, మేజర్‌న్యూస్:**
తిరుమలకు విచ్చేసిన ఏపీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి శ్రీవారిని దర్శించుకున్నారు.ముందుగా ఆలయానికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలకగా ముందుగా ధ్వజస్తంబానికి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం వేద పండితులు ఆశీర్వాచనం పలకగా ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు..

## డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసం

**- డిసెంబరు 17వ తేదీ నుండి సుప్రభాతం స్థానంలో తిరుప్పావై**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 17వ తేదీన తెల్లవారుజామున 12.34 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ ఉదయం నుండి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. కాగా ధనుర్మాస ఘడియలు 2024 జనవరి 14న ముగియనున్నాయి.

ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం : పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

ఆండాళ్ తిరుప్పావై పారాయణం: 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

## క్రీడాకారుడికి 20 వేలు ఆర్థిక సహాయం

**- 2024 ఒలంపిక్స్ లో విజేతగా నిలవాలి : తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి టైక్వాండో క్రీడలో రాణిస్తున్న తిరుపతి రూరల్ పరిధిలోని లింగేశ్వర నగర్ కు చెందిన మహేష్ కు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ ం ం వా ం ం తుమ్మలగుంట నివాసం వద్ద మహేష్ కు మోహిత్ రెడ్డి నగదును అందజేశారు. 2024 ఒలంపిక్స్‌లో విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. తండ్రి సాధారణ పెయింటర్ కావడంతో చిన్నప్పటి నుంచి మహేష్ టైక్వాండో క్రీడపై ఆసక్తి పెంచుకొని కష్టపడ్డాడు. జాతీయస్థాయిలో 2022 లో నేపాల్‌తో పోటీ పడిన అంశాన్ని తెలియజేశాడు. ఢిల్లీ క్రీడా అకాడమీలో ఉంటూ 2024 ఒలంపిక్స్ పోటీలకు సిద్ధమవుతున్నట్టు వెల్లడించారు. ఈ క్రమంలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందించిన సాయం మెరుగైన డైట్ తీసుకునేందుకు వినియోగిస్తానని స్పష్టం చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆర్థిక సాయం అందజేస్తున్న తుడా ఛైర్మెన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

## పుల్లూరులో ఆంధ్ర ప్రదేశ్ కు
# జగనే ఎందుకుకావాలి కార్యక్రమం

ఐరాల,(మేజర్ న్యూస్)



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ఎందుకు రావాలి' అనే కార్యక్రమంలో భాగంగా గురువారం ఐరాల మండలం పరిధిలోని పుల్లూరు గ్రామ పంచాతీ సర్పంచి పి.సి.మునిరత్నం అధ్యక్షతన . ఐరాల మండలం పుల్లూరు గ్రామ సచివాలయంలో ఐరాల మండల సచివాలయం కన్వీనర్ ప్రతాప్ రెడ్డిగారు, వైసిపి నాయకులు హరి, లోకనాథ్ రెడ్డి, సూరి రెడ్డి, జ్యోతి, యుగంధర్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంతలో వ్యర్థాలు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

రేణిగుంట మేజర్ న్యూస్:



గత మూడు రోజులుగా ఎడతెరపు లెకుండా కురిసిన వర్షాలకు రేణిగుంట పంచాయతి పరిధిలోని వారపు సంతలో చెత్త చేదరలతో నిందిపోవడంతో సర్పంచ్ నగేషం ఆదేశాల మేరకు అస్తవ్యస్తంగా ఉన్న చెత్తను పంచాయతీ కార్మికు లు తొలగించారు. శనివారం సంత సమీపిస్తుండడంతో తిరుపతి చిత్తూరు నెల్లూరు కడప జిల్లా నుండి కాక పక్క రాష్ట్రాల తమిళనాడు నుండి కూడా సంతకు ప్రజలు చేరు ఉంటుంటారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన సంత పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ నగేషం సంత పై దృష్టి సారించారు. పంచాయతీ కార్మికులతో సంతను పరిశుభ్రం చేయించారు.

## విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తి
### అధికారులు, సిబ్బంది సేవలు
## ప్రశంసనీయం సిఎండి కె.సంతోష రావు

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్



మిచౌంగ్ తుపాన్ కారణంగా తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో కురిసిన భారీ వర్షానికి అతలా కుతలమైన విద్యుత్ సరఫరాను అతి తక్కువ సమయంలో పునరుద్ధరించామని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తెలిపారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు సిఎండి సంతోష రావు గత మూడు రోజులుగా నెల్లూరు జిల్లాలోనే వుంటూ సరఫరా పునరుద్ధరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ఉధృతి కొనసాగుతున్న ప్రాంతాల్లో కూడా సంస్థ అధికారులు, సిబ్బంది రేయిం బవళ్ళు శ్రమించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం ప్రశంసనీయ మన్నారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గృహ, తాగునీటి సరఫరా కోసం అవసరమైన విద్యుత్ సర్వీసులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించి నట్లు తెలియజేశారు. నీటి ప్రవాహం తగ్గిన తర్వాత శాశ్వత ప్రాతిపదికన మరమ్మతు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. భారీ వర్షం కారణంగా సంస్థ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన 11.53 లక్షల విద్యుత్ సర్వీసులకు గురువారం సాయంత్రా నికి సరఫరాను పునరుద్ధరించా మన్నారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333 కాల్ చేయవచ్చుని, అదేవిధంగా సంస్థ వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేసి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.

## పుల్లూరులో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

ఐరాల, (మేజర్ న్యూస్)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆంధ్ర ప్రదేశ్ కు జగనే ఎందుకు రావాలి అనేకా ర్య క్రమంలో భాగంగా గురువారం ఐరాల మండలం పుల్లూరు గ్రామ సచివాలయంలో పుల్లూరు గ్రామ సర్పంచ్ పి.సి.మునిరత్నం అధ్యక్షతన జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐరాల మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పి.చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఐరాల మండల అభివృద్ధి అధికారి నాగరాజు, ఐరాల మండల సచివాలయాల కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు హరి, లోకనాథ్ రెడ్డి, సూరి రెడ్డి, జ్యోతి, యుగంధర్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య పధకం
# జగనన్న పదో రత్నమా
## శ్రీకాళహస్తీ తెలుగుదేశం పార్టీ నాయకులు

శ్రీకాళహస్తీ, మేజర్ న్యూస్

మాట తప్పను మడమ తిప్పను అని ప్రగల్భాలు పలికి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు ఆత్మహత్య పధకం అనే పదో రత్నాన్ని కూడా అనధికారికంగా అమలు చేస్తున్నట్లు ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనంతగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులతో కరవు కోరల్లో చిక్కుకున్న రైతాంగానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బాసటగా నిలవకపోవడం అత్యంత బాధ్యతా రాహిత్యం అని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. ఖరీఫ్‌లో తగినంత వర్షాలు కురవక రైతులకు నీటి లభ్యత లేక పంటలు వేసుకోలేని దిక్కులేని పరిస్థితుల్లో ఉంటే కనీసం స్పందించని జగన్మోహన్ రెడ్డి తన పార్టీ పేరులో మాత్రం రైతు పదాన్ని పెట్టుకొని రైతాంగానికి చావును పరిచయం చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు.కరువు కారణంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఊహించని విధంగా మిచౌంగ్ తుఫాను కారణంగా అక్కడక్కడా వేసుకున్న పంటలు కాస్తా తుడిచిపెట్టుకుపోయి తీవ్రమైన కష్టాలను తెచ్చిపెట్టిందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.తుఫాను తీవ్రతను అంచనా వేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యం చేయడం వలన రైతులు తమ పంట ఫలాలను జాగ్రత్త చేసుకోలేక పోవడానికి జగన్ ప్రభుత్వమే కారణమని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు.కరువు కోరల్లో చిక్కుకున్న రైతాంగానికి కనీస సాయం చేయకుండా గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, నష్టాల్లో కూరుకుపోయిన రైతుల బలవన్మరణాలకు కారణమవుతూ నవరత్నాలతో పాటుగా ఆత్మహత్య పధకం అనే పదో రత్నాన్ని జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు.తుఫాను కారణంగా దెబ్బతిన్న పంట కాలువలకు మరమ్మత్తులు చేసి నీటి పారుదల వ్యవస్థను యుద్ధప్రాతిపదికన సరిచేయడానికి చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా ప్రభుత్వం వెంటనే తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, పంట నష్టాన్ని మదింపు చేసి సకాలంలో పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ, తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి గంగనపల్లి రమేష్, యం.శివకుమార్, మైనారిటీ విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు మహ్మద్ రఫీ, సులేమాన్, పఠాన్ మహ్మద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో
## భార్య తలపై నరికిన భర్త

రొంపిచెర్ల, మేజర్ న్యూస్:



భార్య ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానం తో భర్త భార్య తల నరికిన సంఘటన గురువారం రాత్రి రొంపిచెర్లలో చోటు చేసుకుంది. ఎస్ఐ కృష్ణయ్య కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి... రొంపిచెర్ల గ్రామపంచాయతీ, పాలెం వీటికి చెందిన వాహిదా (32) పీలేరుకు చెందిన ఖాజా కిజర్ (42) ఇరువురు 14 సంవత్సరాల క్రితం ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. భర్త ఆర్టీసీ కండక్టర్ గా పనిచేస్తుండేవాడు. అయితే మూడు సంవత్సరాల క్రితం భర్త ఉద్యోగానికి రాజీనామా చేసి ఆటో నడుపుకుంటున్నాడు. ఈ క్రమంలో భార్య ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానంతో వారం రోజులుగా భార్యాభర్తలు ఘర్షణ పడుతున్నారు. గురువారం రాత్రి 7 గంటలకు కత్తితో భార్య తల మీద నరికి వేశాడు. దీంతో పిల్లలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఆమెను అతని నుండి విడిపించి పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్ల పరీక్షించి, పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారని తెలియజేశారు. రొంపిచెర్ల పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేస్తామని ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

## పాతపాళ్యంలో లో దేవాలయ భూమి పూజ

ఐరాల,(మేజర్ న్యూస్) ఐరాల



మండలంపరిధిలోని పాతపాళ్యం గ్రామంలో ఐరాల మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జయ చంద్ర ఆధ్వర్యంలో పాత పాళ్యం గ్రామంలో నూతన దేవాలయం నిర్మాణం కోసం గురువారం భూమి పూజ కార్యక్రమాలు మోతుకూరు సోము శేఖర్ గారు, వేంకటేష్ గారు, సర్పంచ్ లు తులసి, రాజేంద్ర, మాజీ యం.పి.టి.సీ నటరాజ్ గారు, వీరరాఘవ నాయుడు గారు, అరుణ్ గారు తదితరులు పాల్గొన్నారు..

## బైపాస్ ద్రోహులను తరిమికొట్టండి - టిడిపి
### తూర్పు వైపున బైపాస్ కోరుతూ వీకోటలో
### రెవిన్యూ కార్యాలయం ముట్టడి ..
### ఆర్డిఓకు వినతిపత్రం అందజేత..



వి.కోట మేజర్ న్యూస్

వి.కోట మూడు రాష్ట్రాల కూడలి ప్రాంతమైన వి.కోటకు మంజూరైన నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు తూర్పు వైపునే వేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముట్టడించారు.వి.కోట బైపాస్ రోడ్డు వల్ల భూములు కోల్పోతున్న రైతులతో గ్రామసభ నిర్వహించేందుకు వచ్చిన పలమనేరు ఆర్డిఓకు టిడిపి నుంచి నిరసనసభలు తగిలాయి.గురువారం ఉదయాన్నే భారీ సంఖ్యలో దుర్గమ్మ ఆలయం వద్దకు చేరుకున్న టిడిపి నాయకులు ర్యాలీగా బయలుదేరి రెవెన్యూ కార్యాలయం ముందు బైఠాయించారు.పలమనేర్ నుంచి వి.కోట తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు అడ్డులేవక పొగ ముట్టడించే కార్యక్రమం చేపట్టారు.ఏదైనా అభ్యంతరాలు ఉంటే తనకు నివేదిస్తే ఆనివేదికను ఉన్నతాధికారులకు పంపి తను చర్యలు తీసుకుంటారని ఆయన తెలపడంతో తెలుగుదేశం. బిజెపి నేతలు ఆర్డీవోకు మండల ప్రజల తరపున తూర్పు వైపునే బైపాస్ కావాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.అధికార వైసీపీ నేతలు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై అధికారులకు భారీ ఎత్తున ముడుపులు అందజేసి తూర్పు వైపున మంజూరైన బైపాస్ రోడ్డు అలైన్మెంట్ మార్పు చేశారని టిడిపి నేతలు ఆరోపించారు.వి.కోట భావితరాల భవితను అంధకారంలో నెట్టే అలైన్మెంట్ మార్చిన ద్రోహులను రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని టిడిపి నేతలు ప్రజలకు పిలుపునిచ్చారు.కర్ణాటక మీదుగా బైపాస్ వద్దు.. ఆంధ్ర మీదనే ముద్దు. వి.కోట బైపాస్ కావాలన నినాదాలతో కార్యాలయం హోరెత్తింది.అలాగే కర్ణాటక మీదుగా వెళ్లే అలైన్మెంట్లో భూములు ఇచ్చేందుకు ఇష్టపడింది రైతులు వీరితో జతకట్ట జతకట్టారు.ఈ మేరకు వారి అభ్యత్వాలను సైతం ఆర్డీవోకు సమర్పించారు.. ఈ కార్యక్రమంలో బైపాస్ సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.